# ఆంధ్రశాతవాహనుల అశ్వమేధయాగము

## చారిత్రాత్మక నవల



కవికొండల చంద్రధరం

# ఆంధ్రశాతవాహనుల అశ్వమేధయాగము
# చారిత్రాత్మక నవల



కవికొండల చంద్రధరం

Andhra Satavahanula Aswamethayagamu

(Historical Novel)

© : రచయిత: కవికొండల చంద్రధరం.

వెల : రూ.150/-

ప్రథమ ముద్రణ : 2015

ప్రచురణ (సర్వ హక్కులు) : **K.Ratnasimha**
Pt No.29, Chandragiri-II
Trimlgherry, Secunderabad - 500015
PNo.040-27791052, 27793452

ప్రతులకు : **NAVODAYA BOOK HOUSE**
Book Seller & Distributer,
Opp.Arya Samaj Mandir,
Kachiguda X Roads,
Hyderabad - 500027.
PNo.040-24652387
Cell: 9247471361

కూర్పు మరియు ముద్రణ :
దీప్తి టెక్నికలర్ ప్రింటర్స్,
ప్రియా అపార్టుమెంటు ప్రక్కన
గాంధీనగర్, హైదరాబాదు.
సెల్ - 9949703224

# ఆంధ్రశాతవాహనుల అశ్వమేధయాగము
# చారిత్రాత్మక నవల



**అంకితం**

**అమ్మా నాన్నలకు**

**కీర్తిశేషులు కవికొండల వలసంతలక్ష్మి, రామరత్నంల**

**పవిత్ర పాద పద్మాలకు.**

# పాఠకోత్తములు

ఈ నవల హిస్టరీ లెక్చర్ కన్నా మిస్టరీ పిక్చర్ లా ఉత్కంఠ భరితంగా సాగుతుంది. ఇందులోని చరిత్ర రెండువేల సంవత్సరాల పూర్వందైనా రచయిత మనని ఆకాలం లోకి నౌకాయానం చేయించారు. ఈ నవలలోని రాణీ నాగానికాదేవి స్త్రీశక్తికి ప్రతీక. చరిత్రలో మరుగున పడిన ఈ రాణి పాత్ర యజ్ఞయాగాలలాంటి వైదికవిజ్ఞానంలోను ధర్మశాస్త్ర పరిజ్ఞానంలోను కత్తిపట్టి యుద్ధం చేయడంలోను ఒక జాలరి సైన్యాన్ని కూర్చడంలోను పరిపాలన లోను యుద్ధతంత్రాలు వ్యూహాలు రచించడంలోను గొప్పగా ఆవిష్కరించబడింది. రాజూరాణీల సరసశృంగారం కొంచం ఎక్కువ అనిపించినా అందులో సాహిత్యము శాస్త్రము వ్యాకరణము కూడ నిండివుంది. పాఠకుడిని ఈ నవల ఆసాంతం చదివించగలదనడంలో సందేహం లేదు.

**ఆదుర్తి బాల (రచయిత్రి)**

ఈ కాలంలో అశ్వమేధయాగం చేసేవాళ్ళూ లేరు. చూసే అవకాశం మనకు రాదు. కానీ ఈ నవలద్వారా అసలదేమిటో తెలియవస్తుంది. రుద్రనమకంలో అశ్వమేధస్చమే అనివుంది. అలాగే వివాహంలో కన్యాదానం చేయడం వలన అశ్వమేధయాగం చేసిన ఫలితం వస్తుందనీ వుంటుంది. యజ్ఞయాగాలలో పసువధను గురించి హింస అహింసల గురించి చర్చ ఎప్పుడూ వుంటుంది. కానీ ఆహారం కోసం మనిషి జంతువులను కోసుకు తినడం ఏబుద్ధుడూ మాన్పించలేదు.

**డాక్టర్ పట్టస్వామి నాగప్రసాద్**

యజ్ఞాలు యాగాలు మంత్రాలను గురించి నాకు తెలీదుకానీ ఈ నవలలో రాజురాణీల సరస శృంగారం మాత్రం హృదయానికి హత్తుకునేటట్లు ఉంది.

**డా.ఆదుర్తి రవిప్రసాద్**

శాతవాహనుల చరిత్రలో శాతకర్ణి మహారాజు తరువాత కణ్వుడు పరిపాలించినట్లు ఉంది. ఈ కణ్వుడెవరూ? శాసనాలు కొన్ని రాణి నాగానికా దేవి పేరుమీద ఉన్నాయి. చరిత్రకారులకు శాతకర్ణి మహారాజు ఏమయిందీ తెలీక ఆయనను నిరాధారంగా చంపేశారు. కానీ రచయిత చరిత్రకే ఒక పాఠం నేర్పినట్లుంది ఈ నవల. అదేమిటో మీరే చదివి తెలుసుకోండి. రవికాంచనిచో కవి కాంచునేకదా అనడానికి ఈ నవలే ఒక ఉదాహరణ.

రచయిత ఈ నవలలో అశ్వమేధయాగం చేసే విధానం వ్రాయగలిగారంటే శృతి స్మృతి ఇతిహాస పురాణాది ఉద్గ్రంధాలు అధ్యయనం చేసినట్లు తెలుస్తోంది. వాల్మీకి రామాయణంలో వున్న 'హోతా అధ్వర్యుస్తధోద్గాతా హస్తేన సమయోజయన్. మహిష్యా పరివృత్త్యాచ వావాతాం చ తధాపరామ్' అనే స్లోకపాదాన్ని పట్టుకుని ఎంతో చమత్కారమైన ఇతివృత్తం నిర్మించారు.

**ఖండవల్లి కౌసల్య. భాషాప్రవీణ.** MA (Tel) MA( Eng)

# అవలోకనం

శ్రీ కవికోండల చంద్రధరం గారు వ్రాసిన ఈ నవలాకాలం క్రీస్తు పూర్వం 1-2 శతాబ్దాలనాటిది. ఆంధ్రశాతవాహన రాజులలో పాటలీపుత్ర సింహాసనాన్ని అధీష్టించిన శిముకుని మనుమడు శాతకర్ణి ఈ కథానాయకుడు. ఈ యన పట్టపురాణి నాగానిక. చరిత్రలో నాగనిక(నాగ + అనీక) అనికూడవుంది. ఈ నవలామణి శాతకర్ణి విజయాలన్నిటిలోను తనదైన పాత్ర పోషించింది. భర్తచేత ఎన్నో యజ్ఞయాగాలు దాన ధర్మాలు చేయించి ధర్మ పత్ని అనిపించుకుంది. చివరకు ఆ ధర్మగుణమే తన కొంప ముంచిందా అనిపిస్తుంది.

చరిత్రలో చివరకు శాతకర్ణి ప్రభువు ఏమయ్యాడనేది వివాదమే. శాతకర్ణి తరువాత 100 సంవత్సరాల రాజకీయ చరిత్ర అస్పష్టం. అసలు భారతావని రాజకీయ,సామాజిక,కావ్యచరిత్ర అస్పష్టమే. బౌద్ధ జైన మతాలు బహుళ ప్రచారంలోవుండి మార్గవిధాన కావ్యసృష్టిని నియంత్రించాయని నా అభిప్రాయం. కానీ నవలాకారుడు ఈ లోటును పూడుస్తూ ధర్మరాజాదులలాగా ఒక మహాప్రస్థానాన్ని ఆవిష్కరించడం అభినందనీయం.

హైందవధర్మం ప్రతిమనిషీ భక్తియోగం నుండి ప్రారంభించి జ్ఞానయోగంలోకి మారి చివరకు వైరాగ్యాన్ని పొందాలని చెబుతుంది. అలాగే ధర్మ అర్ధ కామాలనే పురుషార్ధాలను సాధించిన మనిషి అంతటితో ఆగిపోకుండా మోక్షమనే చతుర్ధ పురుషార్ధాన్ని కూడా జేరుకోవాలని చెబుతుంది. ఈ నవల ఈ హైందవ ధర్మాన్ని ఆవిష్కరిస్తుంది.

కథనం విషయానికి వస్తే..... ఉత్కంఠభరితమై ఆద్యంతం చదివిస్తుంది. సస్పెన్సు,థ్రిల్లరు,జేమ్సుబాండ్ కథలాగా ననమాట.
కథలోని అన్ని స్త్రీ పాత్రలూ సౌందర్యానికి ప్రతీకలే. అసలు స్త్రీ అంటేనే సౌందర్య స్రవంతి. కానీ ఆధ్యాత్మిక విశ్వ సౌందర్య దర్శనం పొందాలంటే స్త్రీ అనే సౌందర్య స్రవంతిని దాటాలి.

అశ్వమేధయాగాన్ని పూర్తిగా వివరించింది యజుర్వేదం. అందులోను శుక్లయజుర్వేదం తద్విభాగమైన శతపదబ్రాహ్మణం. యాగధర్మాలను యథాతథంగా నవలలలో వ్రాయడానికి వీలులేదు.

కథాకాలం నాటికి తెలుగు భాష పుట్టిందోలేదో సందేహమే. శాతవాహనుడైన హాలుడు తన సాహిత్యాన్ని ప్రాకృతంలో వ్రాయడం ఆ కాలంలో తెలుగునాట వ్యాప్తమైన జైన బౌద్ధ మత వాఙ్మయం ప్రాకృతంలోనే వుండడం గమనార్హం. ఈ నవలలోని రాజురాణీల సంభాషణలు అడవిబాపిరాజూ నోరినరసింహశాస్త్రీ వారల లాంటి శిష్టవ్యవహారికం కాక సరళమైన తెలుగు భాషలో వ్రాయడం నేటి పాఠకులను దృష్టిలో పెట్టుకుని కావచ్చు.

ఈ నవలలో శృంగారం ప్రధానరసం. కరుణ వీరాలు అంగిరసాలు. అద్వైత భావ నిరూపణం నవలకు ప్రధాన ప్రయోజనం. హైందవ ధర్మ వైశిష్య ప్రకటనం అంతర్లీనమైన ప్రయోజనం.

ఓం తత్ సత్

**పట్టస్వామి కనకరాజు.**

# నా ముందు మాట

ఆంధ్రశాతవాహనుల ఆశ్వమేధయాగం ఒక చారిత్రాత్మక నవల. క్రీస్తుపూర్వం వంద, నూటయాభయి సంవత్సరాలనాటి కథ. ఆకాలపు చరిత్ర అంటే అది కొన్ని కొండగుర్తుల సమూహం మాత్రమే. చరిత్రకారుల్లోకూడ ఏకాభిప్రాయం ఉండదు. ఆనాటివారు ఏమితిన్నారో తాగారో మాటాడారో తెలియదు. ఆ కాలపు ఆంధ్రులు తెలుగు మాట్లాడారోలేదో కూడ అనుమానమే. శాతవాహనుల చరిత్రలోవున్నఒక శూన్యాన్ని ఈ నవలద్వారా పూడ్చాను.

ఈ నవల ఒక కల్పన మాచత్రమే. నవల అంటే ఆడపిల్ల. ఆడపిల్ల అందంగావుంటేనే కథకు బాగుంటుంది. అందులోను కనక సంపన్న సర్వాలంకార భూషిత సాలంకృత అయితే చక్కగా పెళ్ళికూతురులా ఉంటుంది.

శ్రీకృష్ణదేవరాయలు తెలుగు సాహిత్యంలో 'కేవల కల్పనాకథలు కృత్రిమరత్నము.... అవారిత సత్కవి కల్పనా విభూషావహ పూర్వ వృత్తములు సానలు దీరిన జాతిరత్నముల్' అన్నాడు.

అలాంటిదే ఈ చారిత్రిక కల్పన.

ఈ నవల వాల్మీకి రామాయణంలోని ఒక శ్లోకం ఆధారంగా నిర్మించాను. సృతి స్మృతులలోని అంశాలను కథాగమనంలో వాడుకున్నాను. నా రచనకు చాల ఉపయోగపడిన గ్రంథం కైతప్రం వాసుదేవన్ నంబూదిరి గారి సాగ్నికం అతిరాత్రం. వారి పాదపద్మాలకు నా నమస్కారాలు.

ఈ నవల పూర్తిగా వ్రాసిన తరువాతకానీ చరిత్రలో ఈ రాణీ నాగానికాదేవి స్థానం ఏమిటో తెలియరాలేదు. రాణి నాగానికాదేవి చరిత్ర వ్రాయడం నా భాగ్యంగా భావిస్తున్నాను. మనకు చరిత్రతో పరిచయం ఉన్న రాణులు రాణిరుద్రమదేవి, ఝాన్సీరాణీ, రాణీ పద్మిని, రాణి సంయుక్త. చరిత్రలో రాణి నాగానికాదేవి స్థానం అంతకన్నా ఉన్నతమైనది.

రాణి నాగనికాదేవి ఆర్షధర్మాన్ని ఆచరించిన తీరు అగస్త్యమహర్షి భార్య ఋషీకయైన లోపాముద్రకు, విదుషీమణి గార్గికి, యాజ్ఞవల్క్యమహర్షి భార్య మైత్రేయికి సరిపోలుతుంది. చెప్పుకోవాలంటే ఆదిశంకరుడితో శాస్త్ర వాదం చేసిన మండనమిశ్రుని

భార్య ఉభయభారతి లాంటిది. ఈ మహారాణి ఆచరించిన మహాయాగాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

1.అగ్నాధేయము 2.అన్వారంభనీయము 3.అంగారిక 4.రాజసూయము 5.రెండు అశ్వమేధయాగాలు 6.సప్తాదశ త్రిరాత్రము 7.భగళదశరాత్రము 8.గార్గత్రిరాత్రము 9.గవామయనము 10. ఆప్తోర్యామము 11.అంగీరసమయనము 12.శత త్రిరాత్రము 13.అంగీరస త్రిరాత్రము 14.ఛాందోమపవమాన త్రిరాత్రము.

ఈ కాలంలో ఈ యాగాలు క్రతువులు పేర్లయిన వినిపించటంలేదు.

నాగానికాదేవి ఆత్మ పరమాత్మలో ఐక్యమైవుంటుందనే నా భావన. ఒకవేళ ఆవిడ ఏ లోకంలో వున్నా ఆవిడ పవిత్ర పాదపద్మాలకు నేను శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

అశ్వమేధయాగం అనే నవల వ్రాస్తున్నాను అనగానే పండితులనుంచి పామరుల నుంచి కూడ కలియుగంలో నిషేధము అనే మాట ముందుగా వినిపించింది. ఈ నిషేధము అనేమాటకు మూలం పరాశర స్మృతి. ఆయన 'అశ్వాంభం, గవాలంభం, సన్యాసం, పలపైతృకం, దేవరేణ సదోత్పత్తిం కలేపంచ వివర్జియేత్' అన్నారు. అంటే కలియుగంలో అశ్వమేధయాగము, గవామయము, సన్యాసం పుచ్చుకోవడం, తద్దినాలలో మాంసాహారం వండి వడ్డించడం, పరపురుషుడి ద్వారా సంతానం కనడం నిషేధము అని.

ఈ విషయాన్ని ఒకసారి చతర్వేద పండితులైన శ్రీమాన్ నేతి సీతారామయ్య శర్మగారితో మాట్లాడినపుడు ఆయనకూడ ముందుగా కలియుగంలో నిషేధమనే అన్నారు. అలాఅయితే మరి సన్యాసం పుచ్చుకోవడం కూడ నిషేధమేకదా! మరి ఇప్పుడున్న సన్యాసులు పీఠాధిపతులు ఏమైపోవాలీ అన్నాను. ఆదిశంకరుడుకూడ కలియుగంలో సన్యాసం పుచ్చుకున్నవాడే!

ఆయనేమన్నారంటే 'మరి ఇప్పుడు కంటున్న టెష్టట్యూబు బేబీలంతా ఏమిటీ, దేవరేణ సదోత్పత్తి కదా' అన్నారు. అంటే ఇప్పటి సబ్జుగేటెడ్ మదర్సు (స్త్రీల గర్భాన్ని అద్దెకివ్వడం)కూడ నిషేధమే. చివరకు ఏమన్నారంటే ఇప్పుడుకూడ రాజులు రాజ్యాలు దండయాత్రలు ఉంటే రాజులకు మాత్రం అశ్వమేధయాగం నిషేధం కాదు అని ముగించారు.

నిషేధమా కాదా అనే వాదాలకు సమాధానం ఈ నవలలోనే ఉంది.

చరిత్రలో నాకు తెలిసినంత వరకూ పుష్యమిత్ర శుంగుడు రెండు అశ్వమేధయాగాలు,

ఖారవేలుడు ఒక అశ్వమేధయాగం, శాతకర్ణి రెండు అశ్వమేధయాగాలు సముద్రగుప్తుడు అశ్వమేధయాగం చేశారు. ఇటీవలి కాలంలో NTరామారావుగారు అశ్వమేధయాగం చేశారు. అలాగే డాక్టర్.పెరిశేపల్లి శేషసాయిగారు 2005 సంవత్సరంలో అశ్వమేధయాగం చేశారు. నాకు తెలియనివారింకెందరో! వీరంతా కలియుగంలోవారే!

ఈ నవలలోని చరిత్రకాని శాస్త్రపరిజ్ఞానంకాని ప్రామాణికం కాదు. ఆశ్వమేధయాగం మంత్రాలుకూడ యధాతథంగా వ్రాయడానికి వీలులేదు. ఒక్క రాణి నాగానికదేవి పేరు పట్టుకుని మిగతాదంత ఊహించవలసి వచ్చింది. ఈనవలలోని చారిత్రిక లోపాలను శాస్త్రపరిజ్ఞాన లోపాలను పెద్దలు మన్నింతురుగాక.

ఈ నవల వ్రాయడానికిసహకరించిం పుసులూరి వెంకటేశ్వర ప్రసాదుకు డాKVNS లక్ష్మికి, తమ అభిప్రాయాలను వ్రాసి యిచ్చిన శ్రీమతి ఖండవల్లి కౌసల్య గారికి, డా.నాగప్రసాదు గారికి శ్రీమతి ఆదుర్తి బాల గారికి, డా.రవిప్రసాదు గారికి, ప్రత్యేకంగా అవలోకనం వ్రాసియిచ్చిన పట్టస్వామి కనకరాజు గారికి కృతజ్ఞతలు.

ఇందులో శాతవాహనుల అమరావతి శిల్పాలను ఆం.ప్ర పురావస్తు శాఖవారినుండి తీసుకున్నాను. వారికి నా కృతజ్ఞతలు.

December 2015

రచయిత

**కవికొండల చంద్రధరం**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | విష్ణుర్వైయజ్ఞః | 13 |
| 2. | శూలారోహణం | 20 |
| 3. | యజ్ఞశాల | 26 |
| 4. | భార్యాదానం | 30 |
| 5. | చనసిత | 41 |
| 6. | పడవ ప్రయాణం | 47 |
| 7. | ధాన్యకటకం | 55 |
| 8. | ఆంధ్రమహావిష్ణువు | 61 |
| 9. | రాణి | 67 |
| 10. | సిద్ధముని | 73 |
| 11. | రాణికిపట్టాభిషేకం | 78 |
| 12. | సాగరయుద్ధం | 81 |
| 13. | కళింగుల దండయాత్ర | 89 |
| 14. | రాణి పరిపాలన | 92 |
| 15. | సంధానకరణి | 101 |
| 16. | సిరిచందన | 107 |
| 17. | రాజదర్శనం | 114 |
| 18. | డెమిత్రియస్ ను తరమండి | 120 |
| 19. | చాపల పులుసు | 125 |
| 20. | శూలవ్యూహం | 128 |
| 21. | ఉమామహేశ్వరులు | 131 |
| 22. | శృంగారోత్సవం | 135 |
| 23. | అమరావతి స్థూపం | 145 |
| 24. | సారసిక | 150 |

| | | |
|---|---|---|
| 25. | పాదమస్తక సంధానం | 155 |
| 26. | జయజయవంతి | 157 |
| 27. | పరివర్తన | 163 |
| 28. | మగువకు మనసాయెనా | 166 |
| 29. | మొదటి అశ్వమేధం | 169 |
| 30. | సర్వస్వదానం | 180 |
| 31. | అగ్రహారం | 183 |
| 32. | ఉజ్జయిని దండయాత్ర | 192 |
| 33 | అభిజితులగ్నం | 195 |
| 34. | వింధ్యపర్వతాలు | 199 |
| 35. | ద్వంద్వయుద్ధం | 206 |
| 36. | ఇడారాణి విందు | 218 |
| 37. | విదేశనగరంలో సభ | 228 |
| 38. | మన్మథపూజ | 233 |
| 39. | రాజసూయం | 242 |
| 40. | వివాహం | 246 |
| 41. | క్లియోపాత్ర | 250 |
| 42. | పురుషార్థం | 266 |

# 1. విష్ణుర్వైయజ్ఞః

"విష్ణుర్వైయజ్ఞః ! విష్ణువే యజ్ఞస్వరూపం! యజ్ఞంచేసే మహారాజు చేయించే ఋత్విజుడు విష్ణువే! యజ్ఞంలో అర్పించే హవిస్సు యజ్ఞంలో బలిఇచ్చేఅశ్వము ఆయనే!"

ఈ విషయం అశ్వమేధయాగం చేయించే ఋత్విజుల్లో మధుస్ఛందుడు ఆంధ్రశాతవాహన రాజదంపతులకు చెబుతున్నాడు. చక్రవర్తి శాతకర్ణి, మహారాణి నాగానికాదేవి లతోపాటు మహామంత్రి మల్లనామాత్యుడు కూడ అధ్వర్యుడు చెప్పేవిషయం శ్రద్ధగా వింటున్నారు.

అది శాతవాహనయుగం.

అప్పటికి కలియుగాది మూడువేల సంవత్సరాలు గడిచిపోయాయి. కపిలవస్తు నగరంలో బుద్ధభగవానుడు అవతరించి మూడువందల సంవత్సరాలు గడిచింది. గ్రీకు వీరుడు అలగ్జాండర్ భారతావనిపై దండెత్తి నూటయాభయి సంవత్సరాలు గడిచింది. ఆంధ్రశాతవాహనులు దక్షిణభారతదేశాన్ని ప్రతిష్ఠాన మహానగరం రాజధానిగా పరిపా లిస్తున్నారు. ఆంధ్రశాతవాహనుల తొలి రాజధాని కృష్ణాతీరంలోని శ్రీకాకుళం. రాజదంపతులు ఇంతకు ముందు శ్రీకాకుళంలోఅగ్న్యాధేయము అనేయాగాన్ని చేశారు. వీరి రెండవ రాజధాని ధాన్యకటకం. అమరావతి ధాన్యకటకం రెండు కృష్ణాతీరంలోని జంటనగరాలు. శాతకర్ణి మహారాజు రాణి నాగానికాదేవి అమరావతిలో తమ మొదటి అశ్వమేధయాగం చేశారు. శాతవాహనుల తృతీయ రాజధాని ప్రతిష్ఠానమహానగరం. రారాజులందరినీ జయించి శాతవాహనులు రాజసూయయాగం చేశారు.ఇప్పుడు అంజనేరిలొ రెండవ అశ్వమేధయాగం తలపెట్టారు.

అంజనేరి గ్రామం సహ్యాద్రి పర్వతాలలోని నాసికా క్షేత్రానికి త్రయంబక క్షేత్రానికి మధ్యన వుంది.త్రయంబక క్షేత్రం గోదావరీనదికి పుట్టినిల్లు . సహ్యాద్రి పర్వతాలలోని అంజనేరి హనుమంతునికి జన్మస్థానం.

ఆ సమావేశంలోకి ప్రవేశించిన వార్తాహరుడు చాల ఆయాసపడుతూ నిలబడిపోయాడు. ముందుగా చేయవలసిన జయజయధ్వానాలు కూడ మర్చిపోయాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Andhrasatavahanula+Aswamedhayagamu**

* * *